క్లుప్తంగా

ఆర్బీకేల తనిఖీ



ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న మల్లేష్‌కుమార్, విజయకుమార్‌రెడ్డి

సి.బెళగల్: మండల కేంద్రం సి. బెళగల్‌తోపాటు పోలకల్, బ్రాహ్మణదొడ్డి, బురాన్‌దొడ్డిలోని ఆర్బీకేలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్, గూడూరు ల్యాబ్ ఏఓ విజయకుమార్‌రెడ్డి తనిఖీ చేశారు. ఎరువులు, మందుల నిల్వను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ ఆర్బీకేల ద్వారా విక్రయించిన ఎరువులు, మందులకు సంబంధించిన నగదును నిర్దీత సమయంలో ప్రభుత్వ ఖాతాలకు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సిద్ధు, వీపీఏలు భరత్, ఊర్మిళ, అఫ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

సురక్ష శిబిరాలతో అందరికీ ఆరోగ్యం



కిట్లు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు సద్దల సరళమ్మ

పాణ్యం: ప్రభుత్వం సురక్ష శిబిరాలతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందిస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు సద్దల సరళమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండజుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం పలువురికి మెడికల్ కిట్లు అందజేశారు.

ఘనంగా వివేకానంద జయంతి



వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిన్నారులు

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి కౌశల్య ఆధ్వర్యంలో జరిగిన వేడకల్లో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

16న అవధూత రామిరెడ్డి ఆరాధన



అవధూత రామిరెడ్డి తాత

కల్లూరు: స్థానిక అవధూత రామిరెడ్డి తాత ఆరాధన మహోత్సవం ఈ నెల 16న నిర్వహించనున్నట్లు తాత సేవా సంస్థాన్ అధ్యక్షులు దాసరి రామచంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం మేలుకొలుపు సుప్రభాత, పంచామృతాభిషేకం, అర్చన, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. హిందూ ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థల పీఠాధిపతుల ఆధ్వర్యంలో అవధూత రామిరెడ్డి తాత కాంస్య విగ్రహ శోభాయాత్ర ఉంటుందన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల సంబరాలు

కోడుమూరు : వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్తగా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను నియమిస్తూ అధిష్టానం ప్రకటించడాన్ని హర్షిస్తూ శుక్రవారం కోడుమూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోడుమూరు సింగిల్‌విండో అధ్యక్షుడు క్రిష్టారెడ్డి మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్తగా డా.సతీష్‌ను సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, నాయకులు వెంకటగిరి గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, బోరెల్లి సోమన్న, రాఘవేంద్ర, శివరాముడు, సద్దల శ్రీనివాసులు, లద్దగిరి బందెనవాజ్, గోపి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

భార్య, భర్తకు గాయాలు

పాణ్యం: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య, భర్త గాయాలపాలయ్యారు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది తెలిపిన వివరాలు.. కల్లూరు మండలం పందిపాడు గ్రామానికి చెందిన బోయ మధు, అతని భార్య మహేశ్వరి కడప నుంచి స్వగ్రామానికి బైక్‌పై వస్తుండగా ఎస్సార్బీసీ కాల్వ సమీపంలో వెనుక వస్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో భార్య, భర్త గాయపడగా చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

● ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



కోడుమూరు పీహెచ్‌సీలో రూ.2.22కోట్లతో నిర్మించిన వార్డుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డా.సుధాకర్

కోడుమూరు రూరల్ : సీఎం జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి, అన్నివర్గాల పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. శుక్రవారం కోడుమూరులోని ప్రభుత్వాసుపత్రిలో రూ.2.22కోట్లతో నిర్మించిన లేబర్, గైనిక్, అనస్తీషియా వార్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని, నాడు–నేడు ద్వారా ప్రభుత్వాసుపత్రులను ఆధునీకరించి రూపురేఖలు మార్చేశారని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25లక్షల వరకు పెంచి పేదలకు వైద్యాన్ని జగనన్న మరింత చేరువ చేశారన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డా.నాగరాజు, గోరంట్ల సర్పంచ్ బాలకృష్ణ, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, స్థానిక నాయకులు మధన్‌మోహన్‌రెడ్డి, బలరాం, కొలుట్ల, ఏకాంబరం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సతీష్ గెలుపునకు కృషి

వైఎస్సార్‌సీపీ అధిష్టానం కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను నియమించడాన్ని స్వాగతిస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. లేబర్, గైనిక్, అనస్తీషియా వార్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచన మేరకు డా.సతీష్ గెలుపునకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపించడమే తమ ధ్యేయమన్నారు. కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం దాదాపు రూ.200కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని, ప్రజలు వైఎస్సార్‌సీపీ మళ్లీ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు గారడీ మాటలు నమ్మొద్దని, అన్నివర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందజేసిన వైఎస్సార్ సీపీ మరోమారు గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.


● ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

సి.బెళగల్: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిందని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. మండలంలోని పోలకల్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ బొంతల మునెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోను తదితర నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పోలకల్‌లో విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ వివరాల మేరకు మీ కుటుంబాలకు లబ్ధి చేకూరిందా.. లేదా అని ఎమ్మెల్యే ఆరా తీయగా వర్తించాయని లబ్ధిదారులు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల సమస్యలు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తేగా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామ, మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యల వివరాల నివేదికలను తనకు అందజేయాలని, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సి.బెళగల్ ఎంపీటీసీ సభ్యుడు వీరన్నగౌడ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నకొండయ్య, విద్యుత్ ఏఈ సుకుమార్, ఏఓ మల్లేష్ కుమార్, ఐసీడీఎస్ సూర్‌వైజర్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు సునీల్‌రాణి, రఫీ, వీఆర్వో రఫీ, తిమ్మన్న, సోమశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సోముడు, సోమప్ప, భీమన్న, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుక్‌లెట్‌ను లబ్ధిదారుడికి అందజేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్, ఎంపీపీ బొంతల మునెప్ప

కొండచిలువల హల్‌చల్



చెట్టుపై ఉన్న కొండచిలువ

పాణ్యం: మండలంలో శుక్రవారం రెండు కొండచిలువలు హల్‌చల్ చేశాయి. పాణ్యంలోని స్టీల్‌ప్లాంట్ వెనక ఉన్న పొలాల్లో కొండచిలువను గుర్తించిన రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పాణ్యం డీఆర్‌ఓ చంద్రహాస్ , బీట్ అధికారి లక్ష్మీదేవి..కొండచిలువను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అంతలోనే అది చెట్టుపైకి ఎక్కింది. దీంతో నంద్యాల నుంచి రెస్క్యూటీమ్ తారక్, ప్రవీణ్ వచ్చి 15 అడుగులు పొడవు ఉన్న కొండచిలువను బంధించి, స్థానిక అడవీలో వదిలేశారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

రోడ్డుపై అడ్డంగా..

గోరుకల్లు–కొట్టాల గ్రామాల మధ్య భారీ కొండచిలువ రోడ్డుపై అడ్డంగా ఉండడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం రాత్రి భారీ కొండచిలువ రోడ్డుపై ఉండిపోయింది. దీంతో వాహనాదారులు అటు ఇటు నిలిచిపోయారు. ఎంతసేపు శబ్దం చేసినా కదలలేదు. దీంతో దాదాపు అరగంటసేపు నిలిచిపోయారు. అది ఎట్టకేలకు నెమ్మదిగా రోడ్డు దాటడంతో వాహనదారులు రాకపోకలను కొనసాగించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



కబడ్డీలో తలపడుతున్న పాణ్యం, సుగాలిమెట్ట జట్లు

కల్లూరు: క్రీడాల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెద్ద ఈశ్వరయ్య సూచించారు. శుక్రవారం ఉలిందకొండ పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు నిర్వహించారు. క్రికెట్ ఫైనల్‌లో చిన్నటేకూరు–తడకనపల్లె గ్రామ సచివాలయాల జట్లు తలపడగా తడకనపల్లె జట్టు విజయం సాధించి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైంది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎ.వి.రమణ, శీనయ్య, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, చిన్న లచ్చప్ప, కుమార్ పాల్గొన్నారు.

రసవత్తరంగా క్రీడాపోటీలు

ఓర్వకల్లు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఆడుదాం..ఆంధ్ర క్రీడా పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలలో జట్టుపై ఓర్వకల్లు జట్టు ఆధిక్యతను సాధించినట్లు హైస్కూల్ పీడీ హరిప్రసాద్ తెలిపారు. ఈ నెల 19న హుసేనాపురం, ఓర్వకల్లు జట్లు ఫైనల్ పోటీలలో తలపడుతున్నట్లు తెలిపారు.



క్రీడాకారులతో వైఎస్సార్‌సీపీ మండల అధక్షులు ఈశ్వరయ్య

ముగిసిన 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

పాణ్యం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలు శుక్రవారంతో ముగిశాయి. కబడ్డీ ఫైనల్‌లో పాణ్యం, సుగాలిమెట్ట జట్లు తలపడ్డాయి. హోరాహోరీగా సాగిన పోటీలో పాణ్యం విజేతగా నిలిచిందని ఎంపీడీఓ దస్తగిరి తెలిపారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు



విజేతలతో అధికారులు



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్



ఖోఖో క్రీడాకారులతో అధికారులు

గూడూరు: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. కబడ్డీ, వాలీ బాల్, క్రికెట్, ఖో ఖో, టెన్నీస్ తదితర ఆటల పోటీల్లో 35 జట్లు పాల్గొన్నట్లు ఎంపీడీఓ రాముడు తెలిపారు. పురుషుల బాడ్మింటన్‌లో చనుగొండ్ల, మహిళల విభాగంలో బూడిదపాడు, పురుషులు కబడీ విభాగంలో చనుగొండ్ల, మహిళల విభాగంలో బూడిదపాడు, పురుషుల వాలీబాల్ పోటీల్లో గూడూరు పడమర బీసీ కాలనీ, మహిళల విభాగంలో కే.నాగులాపురం క్రీడాకారులు గెలుపొందారన్నారు. అదేవిధంగా ఖోఖో లో పురుషుల విభాగంలో చనుగొండ్ల, మహిళల విభాగంలో బూడిదపాడు, క్రికెట్ పురుష ల విభాగంలో గూడూరు పడఖాన వీధి, మహిళల విభాగంలో కే.నాగులాపురం సచివాలయ జట్టు విన్నర్లుగా నిలిచినట్లు ఎంపీడీఓ వివరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, పీడీలు శ్రీనివాసులు, నిక్సన్‌బాబు, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

కోడుమూరు రూరల్ : స్థానిక బాలుర హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలను తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు ఈ ఆటల పోటీలను సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీడీలు సురేంద్ర నాయుడు, రాజు, జూనియర్ అసిస్టెంట్ సురేష్, గ్రామ సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు, వలంటరీలు పాల్గొన్నారు.

కొనసాగిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్లో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు శుక్రవారం కొనసాగాయి. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మండల స్థాయి ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలను అధికారులు నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, వ్యాయామ ఉపాధ్యాయయులు రాఘవేంద్ర, చక్రపాణి, లక్ష్మిరమణ పంచాయతీ కార్యదర్శులు ఆటల పోటీలను పర్యవేక్షించాలరు.

భారీ వాహనాలు వస్తే చర్యలు తప్పవు

గడివేముల: మండల కేంద్రంలోకి జిందాల్ ఫ్యాక్టరీ నుంచి భారీ వాహనాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ బీటీ వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. ఇటీవల మండల కేంద్రంలో భారీ వాహన డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపిన కారణంగా ఓ మహిళ దుర్మరణం చెందడంతో శుక్రవారం ప్రజాసంఘాల నాయకులు రాజు నాయుడు, రియాజ్, రవీంద్ర, ముద్దం నాగనవీన్, మహష్ తదితరులు ఎస్‌ఐని కలిసి వినతిపత్రం ఇచ్చారు. భారీ వాహనాలు మండల కేంద్రలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్‌ఐ మాట్లాడుతూ జిందాల్ ఫ్యాక్టరీ నుంచి గ్రామంలోకి వాహనాలు రాకుండా బూజనూరు క్రాస్ వద్ద, తలముడిపి బాట వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం పోలీసులు పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇప్పటికే ఆర్అండ్‌బీ, ఆర్‌టీఓ అధికారులతో చర్చించినట్లు చెప్పారు.

డిగ్రీ పరీక్షల్లో ఏడుగురు డిబార్

కర్నూలు కల్చరల్: రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో శుక్రవారం జరిగిన డిగ్రీ పరీక్షల్లో చూతిరాతలకు పాల్పడిన ఏడుగురు విద్యార్థులను డిబార్ చేసినట్లు వర్సిటీ పరీక్షల విభాగం డీన్ ఆచార్య నాగస్వరం నరసింహులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 67 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతుండగా ఉదయం సెషన్‌లో జరిగిన మూడు, ఐదవ సెమిస్టర్ పరీక్షలకు 5,753 మందికి గాను 5,488 మంది హాజరు కాగా 265 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం సెషన్‌లో జరిగిన మొదటి సెమిస్టర్ పరీక్షకు 830 మందికి గాను 749 మంది హాజరు కాగా 81 మంది గైర్హాజరయ్యారన్నారు. కర్నూలు శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, కర్నూలు వాసవీ మహిళా కళాశాల డిగ్రీ కళాశాలలో ఇద్దరు, నంద్యాల అక్షర డిగ్రీ కళాశాల, కర్నూలు సెయింట్ జోసప్స్ డిగ్రీ కళాశాల, సాయికృష్ణ డిగ్రీ కళాశాలలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం ఏడుగురు విద్యార్థులు చూచిరాతలకు పాల్పడగా వారిని డిబార్ చేసినట్లు పేర్కొన్నారు.

సత్రం నిర్మాణానికి సహకారం

కర్నూలు(అర్బన్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో ఎరుకల సత్రం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఏపీ అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్‌పర్సన్, పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి హామీ ఇచ్చినట్లు టీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆమె అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో అహోబిలంలో ఎరుకల సత్రం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 30 సెంట్ల స్థలాన్ని కేటాయించిన విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లామన్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు నిర్మించనున్న సత్రం నిర్మాణానికి దాతలు కూడా ముందుకు రావాలని కోరారు.

నేడు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రత్యేకాధికారి రాక

కర్నూలు(అర్బన్): జిల్లాలో కొనసాగుతున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను పరిశీలించేందుకు సంకల్ప్ యాత్ర ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్ శనివారం జిల్లాకు రానున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ జి.నాసరరెడ్డి తెలిపారు.శుక్రవారంఆయన మాట్లాడుతూ కర్నూలుఅర్బన్, రూరల్‌లో జరుగుతున్న గ్రామసభల్లో పాల్గొంటారన్నారు.

సేఫ్ కష్టడీ ఆర్టికల్స్‌ను వెనక్కి తీసుకోండి



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

కర్నూలు(సెంట్రల్): ట్రెజరీకి సంబంధించి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచిన సేఫ్ కష్టడీ ఆర్టికల్స్‌ను వెనక్కి తీసుకోవాలని జేసీ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌ల్లో మూడేళ్లకుపైగా భద్రపరచిన వస్తువులను వెనక్కి తీసుకోవడంపై అడిషినల్ ఎస్పీ ఎన్.నాగరాజుతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్లకు పైగా భద్ర పరచిన సేఫ్ కస్టడీ ఆర్టికల్స్‌ను ధ్వంసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 135ను విడుదల చేసిందన్నారు. ఆదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మూడేళ్లు కాని వస్తువుల వివరాలను కమిటీకి తెలియజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ట్రెజరీ డీడీ రామచంద్రరావు, డీపీఓ నాగరాజునాయుడు, ఉపాధికల్పన అధికారి దీప్తి, డీఈఓ రంగారెడ్డి, ఎస్‌టీఓ కరుణాకర్ పాల్గొన్నారు.

శబరిమలైకు బయలుదేరిన అయ్యప్పభక్తులు



శ్రీధర్మపురి అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న ఎస్వీ విజయమనోహరి



అయ్యప్ప భక్తులకు పండ్లు అందజేస్తున్న ముస్లింలు

కోడుమూరు రూరల్ : మండల కేంద్రం కోడుమూరులో దాతల సహకారంతో రూ.10కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీధర్మపురి అయ్యప్ప ఆలయం వద్ద నుంచి సుమారు 100మందికి పైగా అయ్యప్ప భక్తులు ఇరుముడి ధరించి శుక్రవారం శబరిమలైకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడితో శబరిమలైకు వెళ్తున్న అయ్యప్ప భక్తులను సాగనంపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నలుబోలు భాస్కరరెడ్డి, గంగాధర్, రవికుమార్, గోపి, కిరణ్‌కుమార్, రఘు, నాగేశ్వరరెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సత్కరించారు.

పండ్లు పంపిణీ చేసిన ముస్లింలు

ఇరుముడి ధరించి శబరిమలైకు వెళ్తుతున్న అయ్యప్ప భక్తులకు కోడుమూరుకు చెందిన ముస్లింలు పెద్దలు ముస్తాఫా ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. గపూర్‌మియ్యా, కరీంముల్లా, ఖాజా, మహమ్మద్ రఫీ, ఖాజామోద్దీన్, షఫీ, మిన్నెల్లా తదితరులు సోదర భావంతో పండ్లు ఫలహారాలను అందజేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు.

రైతన్నల కలల స్వప్నం గాలేరు



నాడు: గాలేరు కాల్వ పనులు పూర్తి కాకముందే నీళ్లు వదిలిన దృశ్యం



లైనింగ్ పూర్తి చేశాక గాలేరు నగరి కాల్వ

● గాలికొదిలేసిన గత ప్రభుత్వం
● అభివృద్ధి చేసిన జగనన్న ప్రభుత్వం
● హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాత



పాణ్యం: రైతన్నల స్వప్నం గాలేరు నగరి సుజలస్రవంతి (జీఎన్ఎస్ఎస్) పథకం జగనన్న నెరవేర్చారు. కృష్ణా జలాలు కడలిలో కలిసిపోకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి సీమలోని బీడు భూములకు మళ్లించి సాగు, తాగునీటి అవసరాలు తీర్చాలనే దృఢ సంకల్పంతో దివంగత నేత వైఎస్ఆర్ చేపట్టిన గాలేరు నగరి సుజలస్రవంతి (జీఎన్ఎస్ఎస్) కాల్వ పనులను ఆయన మరణానంతరం చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యం చేశారు. ఈ ప్రాజెక్టును కేవలం ప్రచారం కోసమే వాడుకొని వదిలేశారు. కాల్వ పనులు పూర్తి కాకున్నా తానే గాలేరుకు మొదటిసారి నీరిచ్చానని చెప్పుకునేందుకు 2016లో నీటిని విడుదల చేశారు. దీంతో కాల్వ లీకేజీలకు గురైంది. పారే వృథా అయ్యాయి. అప్పటి కాల్వ సామర్థ్యం 20 వేల క్యూసెక్కులు మాత్రమే. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గాలేరు నగరి సుజల స్రవంతిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్క నీటి బొట్టు వృథా కాకుండా మరమ్మతులు చేయించారు. గోరుకల్లు జలాశయం రెగ్యులేటర్ (జీరో) నుంచి అవుకు టన్నెల్ వరకు 57.770 కిలోమీటర్ల దూరం లైనింగ్ పనులు చేపట్టారు. ఇందుకు రూ.632 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం గాలేరు కాల్వకు 95 శాతం పైగానే పనులు పూర్తయ్యాయి. కాల్వ వెడల్పు 41 మీటర్లు, ఎత్తు 9.5 మీటర్ల మేరా రూపొందించారు. లైనింగ్ పనుల తర్వాత కాల్వ సామర్థ్యం 30 వేల క్యూసెక్కులు. ఇటీవల కాల్వకు లైనింగ్ పనులు పూర్తి చేశాక అధికారుల ట్రయల్‌రన్ నిర్వహించారు. కాల్వ వెంట ఎక్కడా నీటి చుక్క లీకేజీ కాలేదు. దీంతో ముఖ్యమంత్రి గాలేరు కాల్వ జాతికి అంకితం చేశారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి

కర్నూలు (లీగల్): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సీహెచ్‌వీఎన్ శ్రీనివాసరావు శుక్రవారం నగర సమీపంలోని షిరిడీ సాయి వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. అక్కడ వృద్ధులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు లీగల్ సర్వీసెస్ యాక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సాయం పొందొచ్చని ఆయన తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కోడుమూరు, పాణ్యం
70750 09147 (కోడుమూరు),
70750 09185 (పాణ్యం)
Office mail : sakshiknladvt@gmail.com